విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
శుక్రవారం 23 ఆగస్టు, 2024. 4 పేజీలు



రెడ్‌క్రాస్‌ను సందర్శించిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ బృందం

విశాలాంధ్ర -కావలి: కావలి యూత్ రెడ్ క్రాస్ దేశానికే మంచి న చిన్న పట్టణంలో విస్తృత సేవలందిస్తున్నారని ప్రశంస అంతర్జాతీయ రెడ్ క్రాస్ ప్రధాన కేంద్రం జెనివా అధికారిణి కాతేరిన మేరీ మార్టిన్ తన బృందంతో గురువారం కావలి రెడ్ క్రాస్‌ను సందర్శించారు. ఆమెతో పాటు ఇంటర్నేషనల్ కమిటీ ఫర్ రెడ్‌క్రాస్ భారతదేశ సహకారాధికారి జాన్‌జార్జ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమాచారాధికారిణి రాణి విభూషిత, ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ తెనాలి మధుబాబు బృందంలో ఉన్నారు. వారికి కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ బెజవాడ రవికుమార్, దాకారపు రవిప్రకాష్ లు ఘనంగా స్వాగతం పలికారు. కావలి యూత్ రెడ్‌క్రాస్ ప్రతినిధులు బీదా లక్ష్మీనంద, సౌందర్యదీపిక, కీర్తన, సావిత్రి, శ్రావ్య, ధాత్రి, తేజశ్వినిలు కావలి రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతరం కేతరిన్ మేరీ మార్టిన్ మాట్లాడుతూ జెనివా నుండి పలుదేశాలు పర్యటిస్తూ ఇండియాకు వచ్చానని ఆంధ్రప్రదేశ్లో కావలి రెడ్‌క్రాస్ కార్యక్రమాలు తన మనస్సును హత్తుకున్నాయన్నారు. కావలి యూత్ రెడ్ క్రాస్‌ను రాష్ట్రానికి, దేశానికీ ఒక నమూనాగా తీర్చిదిద్దుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్వరలో ప్రారంభం కానున్న తలసేమియా కేంద్రం ప్రధానదాత రమేష్ రెడ్డి, సంచార జాతుల ప్రజలకు సేవలందిస్తున్న మాజీ మునిసిపల్ కౌన్సిలర్ నందనవనం సీతాలక్ష్మి మరియు కావలి రెడ్ క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డిలను సత్కరించారు.

లేడీడాక్టర్ పైన జరిగిన ఘటనకు నిరసన

-బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : మెడికల్ కాలేజ్‌లో లేడీ ట్రైనీ డాక్టర్ పైన జరిగిన హత్యాచార ఘటనకు నిరసన తెలియచేసే క్రమంలో భాగంగా,నెల్లూరు జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణం లోనియూనియన్ బ్యాంకుఆఫ్ ఇండియా ప్రధాన శాఖవద్ద నెల్లూరు పట్టణం లో పనిచేస్తున్న ఉద్యోగులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియచేసారు. ఈ నిరసన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం మహిళా నాయకురాలు కనుపర్తి మృదుల మాట్లాడుతూ కొలకత్తా మెడికల్ కాలేజ్ లో లేడీ ట్రైనీ డాక్టర్ పైన ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఉద్యోగ ఉపాధి అవకాశాల ద్వారా మహిళలు వారి జీవితాలను ఉజ్వలంగా మార్చుకుంటున్న తరుణం లో పని చేస్తున్న కార్యాలయాలలో మహిళల పై దాడులు, లైంగిక వేధింపులు పాల్పడటం చాలా బాధాకరం.ఇలాంటి పరిస్థితులు పునరావృతంకాకుండాప్రభుత్వాలు బాధ్యులను కఠినంగా శిక్షించాలనిఆమెతెలియచేసారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకులు కుముతవల్లి,హరిత,దేవసేన,నెల్లూరు పట్టణ వ్యాప్తి గా ఉన్న బ్యాంకు ఉదోగులు హాజరై కొలకత్తా లేడీ ట్రైనీ డాక్టర్ పై జరిగినఅమానవీయ ఘటనకు నిరసనవ్యక్తం చేశారు.

ఇసుక రవాణా భారం తగ్గింపుకు చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రజలకు ఇసుక రవాణా భారం తగ్గించడానికి ఇసుక రవాణా ధరలు నిర్ధారించడంజరిగిందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వెల్లడించారు. గురువారం జిల్లా కలెక్టర్ ట్రాన్స్పోర్టర్లు, రవాణా శాఖ అధికారులతో తిక్కన ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మన జిల్లాలో మర్రిపాడు సాండ్ డిపో పని చేస్తున్నదని ,దీనిలో 36 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని ఇక్కడి నుండి రోజుకు వెయ్యి టన్నులు ఇసుక సరఫరా అవుతున్నదన్నారు. స్టాక్ పాయింట్ దూరంగా ఉండటం వల్ల, ధర ఎక్కువగా ఉందని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. దీనిపై డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ద్వారా ఇసుక రవాణా చార్జీలను ఫిక్స్ చేయడం జరిగిందన్నారు. ఈ రేట్లకు ట్రాన్స్పోర్టర్లు కూడా అంగీకరించారని కలెక్టర్ తెలిపారు. ఇసుకకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 0861-2943569గాని, dmgonellores and complints@gmail.com కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. స్టాక్ యార్డ్ వద్ద టన్ను ఇసుక ధర రూ.370/- గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.మర్రిపాడు తాసిల్దార్ కార్యాలయం వద్ద బుకింగ్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ ఒక ఉద్యోగిని నియమించడం జరిగిందని అన్నారు. ఇసుక రవాణా చేసే వాహనాలను మైన్స్ శాఖ ద్వారా ఎంప్యానల్ చేయడం జరిగిందని ఇసుక కావలసినవారు అందుబాటులో ఉన్న ఎంప్యానల్డ్ వాహనాలను బుక్ చేసుకుని గాని,సొంత వాహనాలద్వార గాని ఇసుక తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. ఇసుక సరఫరా ,అధిక రేట్లు వసూలు చేసిన,రవాణాలో అక్రమాలకు పాల్పడి నట్లయితే సెబ్,పోలీస్ అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ వెల్లడించారు.

ట్రిపుల్ ఎఫ్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని పంటపాలెం వద్ద ఉన్న ట్రిపుల్ ఎఫ్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలోని మేకింగ్ ప్లాంట్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్టు పలు శాఖల అధికారులు గురువారం పరిశీలించి ధ్రువీకరించారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో మేకింగ్ ప్లాంట్ వద్ద ఐదు మంది కార్మికులు ఒక ఆపరేటర్ విధులు నిర్వహిస్తున్నాడని, గడ్డ కట్టిన దానిని ఆయిల్ గా మార్చేందుకు అధిక ఉష్ణోగ్రత ఉన్న కారణంగా ఎక్కడైనా వైర్లు షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం సంభవించి ఉండవచ్చని పొల్యూషన్ బోర్డ్ శశికళ తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని ఆమె తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. అలాగే ప్రమాద స్థలంలో కాలిన సందర్భంగా బయటపడిన రసాయనాలను కూడా కొన్నింటిని శాంపిల్స్ కూడా ఆమె తీసుకొని వెళ్లడం జరిగింది. ప్రాణాపాయం అయితే ఎవరికీ లేదని ప్రమాదం పై అంతస్తులు జరిగినందున పనిచేసే వారంతా ఒక్కసారిగా త్వరితగద్దు నాకు కిందికి వచ్చేయడంతో ప్రాణనష్టందని, గాయాల తగిలిన వారు కూడా ఎవరు లేకపోవడం జరిగిందని ఆమె తెలిపారు. బాయిలర్ మేకింగ్ ప్లాంట్ కు దూరంగా ఉన్నందున మంటలు రేగిన వెంటనే చుట్టుపక్కల నుండి ఫైర్ ఇంజన్లు వచ్చి వెంటనే ఆర్పి వేయడంతో ప్రమాదం తప్పిందని బాయిలర్ ఇన్స్పెక్టర్ సుష్మా తెలిపారు. బాయిలర్ కు ఎలాంటి ముప్పు లేదని బాయిలర్ వల్ల ప్రమాదం జరగలేదని ఆమె ధ్రువీకరించారు. అలాగే లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి, ఫ్యాక్టరీస్ పర్యవేక్షణ అధికారులు కూడా ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. పై శాఖల అధికారులను స్థానిక సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటరమణ ఇల్లు అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం తన ఫైర్ ఇంజన్లను పంపి మండలం అదుపులోకి తెచ్చిందని ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రాంతాష్టం జరగకపోవడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది.

అంబేద్కర్ విగ్రహానికి

విరాళం ప్రకటించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని బృందావనం ఐదో వార్డులో ఏర్పాటు చేయబోతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం కోసం 5 లక్షల భారీ విరాళాన్ని పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి అడిగింది తడవుగా చేతికి ఎముక లేనట్లు 5 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించి, ఆయనకు అపర దాన కర్ణుడు అని ప్రజల్లో వున్న నానుడి సార్థకం అయింది. ఈ రోజు సాయంత్రం కందుకూరు బృందావనం వాసులు పాలేటి కోటేశ్వర రావు, చనమాల వెంకటేశ్వర్లు, జమ్ములమడుగు రవి పాలూరు దొండపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు పులిచర్ల వెంకట సుబ్బారెడ్డి తో కలిసి నెల్లూరు లోని వెమిరెడ్డి కార్యాలయం లో ఎంపి ని కలిసి, విషయం చెప్పగా ఆయన స్పందించి, మంచి కార్యక్రమం తలపెట్టారు.నావంతు సహాయం తప్పక వుంటుంది,అని విరాళంగా 5 లక్షలు ఇస్తాను అని, ఇంకా సహాయం తప్పక చేస్తా అని చెప్పారు. అందుకు ఎంపీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

కావలి సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర -కావలి: కావలి మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ ముఖ్య అతిథిగా హాజరై అక్కడ వున్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలి అని తెలిపారు. అలాగే ప్రభుత్వం వారు కల్పింస్తున్న అవకాశాలు ఉపయోగించుకొని సమాజంలో గౌరవంగా జీవించాలి అని, నేర ప్రవృత్తికి దూరంగా వుండాలి అని అక్కడ వున్న ఖైదీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోపలి పేజీలలో....

రోడ్లను ఆక్రమిస్తే చర్యలు :కమిషనర్ ....4లో

పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి: సీఈఓ జిజెరావు ....3లో

కలుపు నిర్మూలనపై

అవగాహన కార్యక్రమం వారోత్సవాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు లోని కేంద్రీయ విద్యాలయం నందు కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు శాస్త్రవేత్తలు మరియు ప్రిన్సిపాల్ అర్జున్ సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 19 వ వయ్యారి భామ కలుపు నిర్మూలన అవగాహన వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొట్ట మొదిసారిగా వయ్యారి భామ అవవాహన కార్యక్రమం 2004 ఆగస్టు 16 నుండి 22 వరకు జరిపారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 16 నుండి 22 వరకు వయ్యారిభామ కలుపునివారణ వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతూవుంది. వయ్యారి భామ మొక్క గోధుమల దిగుమతితో ఉత్తర అమెరికా నుండి మన దేశం లోకి 1950 సంవత్సరంలో వచ్చింది. ఒక మొక్క పదిహేను వేల నుండి ఒక లక్ష వరకు విత్తనాలు ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. వయ్యారిభామ కలుపు మొక్క హానికర ప్రభావం : వయ్యారిభామ మొక్క వివిధ వ్యవసాయ పంటలలో వైరస్ తెగుళ్లను వ్యాప్తిచేసే పురుగులకు ఆశ్రమంగా వుంటుంది. మనుషుల చర్మం మీద దద్దుర్లు వచ్చి దురద కలుగజేస్తుంది. ఊపిరితిత్తులకి సంబంధించి ఆస్తమా, బ్రాంకైటిస్ మరియు చాలా అతిగా జ్వరం వస్తాయి. జంతువులలో పాల శాతం మరియు పాల నాణ్యత దెబ్బతింటుంది. వయ్యారి భామ నేల నుండి నీటిని, పోషకాలను గ్రహించి పంట మొక్కలకి అందకుండా చేస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

వయ్యారి కలుపు యాజమాన్యం :

ఈ కలుపు మొక్కలను పుష్పించడానికి ముందుగానే వేళ్ళతో సహా పీకి వేసి కాల్చి వెయ్యాలి. కాలి ప్రదేశాల్లో గ్లైఫోసేట్ కలుపు మందును పది నుండి పదిహేను మిల్లి లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి వయ్యారి భామ మొక్కల మీద పిచికారి చెయ్యాలి. వరి పైరులో గమనిస్తే 2,4 సోడియం లవణం పది నుండి పదిహేను మిల్లి లీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. జైగోగ్రామ పెంకు పురుగులని జూలై నుండి ఆగస్టు నెలలలో వదిలినట్లయితే ఇ పెంకు పురుగులు వయ్యారి భామ ఆకులని తినివేసి మొక్క ఎదగ కుండ చేస్తుంది. ప్రజలందరికి ఈ మొక్క మీద అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకటేష్, డా. నీహారిక, డా. జ్యోతి, మయాంక్, విధ్యార్థులు, విధ్యార్థినులు, పాఠశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలో గత నెలలో కలకలం కలిగిన గిరినాయుడు ఇంటిపై కాల్పులు జరిపిన ఘటనలో మరియు చోరీకి పాల్పడ్డ సంఘటనలో పాల్పడ్డఅంతర్ రాష్ట్ర దొంగల ముఠా ఆరుగురు ను అరెస్టు చేసినట్లు పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ తెలిపారు. గురువారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి డి.ఎస్.పి రామచంద్ర రావు ఆదేశాల మేరకు సీఐ యుగంధర్ పర్యవేక్షణలో పీలేరు అర్బన్ ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిందితులను రెడ్ హ్యాండెడ్ గా అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఒంటరిగా ఉన్న జహారాభి అనే ఆమె ఒంటరిగా ఇంటిలో ఉండగా ఆమెపై దాడి చేసి గాయపరిచి ఆమె వద్ద ఉన్న 19 గ్రాముల బంగారాన్ని అపహరించుకొని వెళ్లారని, అలాగే పీలేరు మండలం ఒంటిల్లు సమీపంలోఉన్న గిరిబాబు నాయుడు ఇంటిలోనికి తుపాకులు మరియు కత్తులతో దాడి చేసిన ఘటనలో కూడా వీరిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రకాశం అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న షేక్ .మీరా షరీఫ్ డాక్టరేట్ సాధించారు. చెన్నై సెయింట్ పీటర్స్ ఇనిస్ట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి ఆయన పీహెచ్‌డి సాధించినట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెయింట్ పీటర్స్ త్వరలో జరుపనున్న డిగ్రీ ప్రధానోత్సవం లో(కాన్వోకేషన్) డాక్టరేట్ పట్టా అందజేస్తామని సంస్థ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరునందన శిఖామణి మెయిల్ ద్వారా తెలిపారని షరీఫ్ పేర్కొన్నారు. సంస్థ ఉన్నతాధికారులు డాక్టర్ ఆర్ గుణ శేఖర్, డీన్ ఆర్ అండ్ డి డీన్,డాక్టర్ కె. బాలాజీ, పీ హెచ్ డీ గైడ్,డాక్టర్ ఆర్. రాణి హేమామాలిని, ఐ క్యు ఎ సి డైరెక్టర్ అండ్ ఈఈఈ హెడ్ సహకారానికి షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు.కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్, ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్ సహచరులు వి.హరిబాబు, ఎస్.ఎన్.మీరావలి, ఆరిఫ్, ఏడుకొండలు, ఎస్.రూపలు డాక్టర్ షరీఫ్ ను అభినందించారు. అంతర్జాతీయ జర్నల్స్‌లో మూడు పేపర్ల ప్రచురణ, రెండు సమావేశాల్లో ఆయన భాగస్వామ్యానికి పీ.హెచ్.డీ డిగ్రీ ఇచ్చారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ వివరించారు.

ఎంపీ వేమిరెడ్డి ని కలిసిన సోమశిల విలేఖరి

విశాలాంధ్ర- అనంతసాగరం : అనంతసాగరం మండలం అంతిమతీర్పు రిపోర్టర్ కృష్ణ గురువారం నెల్లూరులోని మాగుంట లేఔట్లో నెల్లూరు జిల్లా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కృష్ణ మాట్లాడుతూ ఎంపీ ను కలవడం చాలా సంతోషంగా ఉందని, సోమశిల గ్రామ విషయాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారని తెలిపారు.

నవాబు పేట అరుంధతీయ వాడలో మాతమ్మ కొలువు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని నవాబు పేట అరుంధతీయ వాడలో ఈ నెల 21 నుండి 25 వరకు జరిగే మాత్మ మ కొలువు (జాతర) ఉత్సవాల్లో మాత మ్మ ఆలయం ప్రాంగణం అం తా మిరిమెట్లు గొలిపె విద్యుత్ దీ పాలంకరణలతో ముస్తాబులో మొ దటి రోజు బుధవారం ఉదయం 5. 30 గంటీ లకు గ్రామ కాపు కట్టుటజరిగింది ఉదయం 10 గం:లకు పు ట్ట బంగారు పెట్టడం,సాయంత్రం 5 గం: లకు మైలు తీర్చు,రాత్రి 9గం: లకు పుట్ట దగ్గర అమ్మవారి కథ కా ర్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగింది.రెండవ రోజు గురువారం కొలువు కార్యక్రమంలో ఉదయం 7 గంటలకు ఎదురు కుంభాలు,మధ్యా హ్నం 12 గంటీ లకు పోతురాజు ము గ్గు దిష్టి తీర్పు,రాత్రి 9 గం లకు అసు రుల పర్వతం కథ భక్త జన సందో హం తో ఆనందోత్సవాల తో వైభవం గా జరిగింది.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సిఐ.

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ . కే వెంకటేశ్వర రావు సూచించారు. గురువారం పట్టణంలో నెలకొన్ని ట్రాఫిక్ సమస్యపై ఆయన దృష్టిసారించారు పామూరు రోడ్డులో సిబ్బందితో పర్యటించి షాపుల ముందు పార్క్ చేసిన వాహనాలను చలానాల విధిస్తూ వారికి తగు సూచనలు చేశారు. ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బదులు కలగకుండా రోడ్ల పై ఉండే తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇష్టం వచ్చినట్లుగా రహదారికి అడ్డుగా వాహనాలు, ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందన్నారు.వాహనాలను పార్కింగ్ స్థలంలోనే నిలుపుదల చేయాలని ఆయన సూచించారు. వన్ వే ట్రాఫిక్ లైన్ నియంత్రించేందుకు బోర్డు ఏర్పాటు చేశారు ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

పచ్చిపాల లక్ష్మణ్ రెడ్డి మృతికి సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాళులు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలులో గురువారం తెల్లవారుజామున మృతి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ విజయ డైరీ అధ్యక్షులు పచ్చిపాల లక్ష్మణ రెడ్డి పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చిపాల నివాసానికి చేరుకుని పార్థిబ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. పార్టీ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య. మాజీ ఎంపీపీ చెట్టిడ్డి పట్టాభిరామిరెడ్డి. చేరెడ్డి కోదండరామిరెడ్డి. కసిరెడ్డి సునీల్ రెడ్డి. చెన్నూరు సుధీర్ రెడ్డి సర్వేపల్లి శివకుమార్.కనుపూరు రామిరెడ్డి.బద్దివోలు సర్పంచ్ వైకాపా ఉగ్గుముడి శశి రెడ్డి, చదలవాడ కృష్ణమ నాయుడు, మధు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభకు అహ్వానం

విశాలాంధ్ర- రాపూరు : గ్రామ పంచాయతీలలో ఈ నెల 23 వ తేది శుక్రవారం జరిగే గ్రామసభల్లో బాగంగా రాపూరు మేజర్ పంచాయతీ లో సర్పంచ్ భూపతి జయమ్మ అధ్యక్ష తన, కార్యాదర్శి మరియు ఇంచార్జీ పంచాయతీ విస్తరణాధికారి శ్రీనివాసులు అధ్వర్యాన జరుగునని తెలియజెసారు. ఈ సందర్బంగా కార్యద ర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలోని 3 సచివాలయాల సిబ్బంది, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, అధికారులు మరియు ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది మరియు పంచాయతీ గ్రామ ప్రజలు పాల్గొని గ్రామసభలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఉదయగిరిలో బీసీజీ కార్యక్రమం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక బిట్ - 3 సచివాలయ పరిధిలోని బీసీ కాలనీలో గురువారం బీసీజీ కార్యక్రమం జరిగింది. ఏఎన్ఎం నూర్జహాన్ అర్హులైన వారికి బీసీజీ వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు పైబడిన వారందరూ ఈవ్యాక్సిన్ కు అర్హుల న్నారు. గర్భవతులు, బాలింతలు, మూడు నెలల్లోపు రక్తదానం చేసిన వారు, ఎచ్ఐవి పాజిటివ్ వ్యాధిగ్రస్తులు ఈ వ్యాక్సినేషన్ ను వేయించుకోవాలన్నారు.

కష్టాల్లో కావలి టైలర్ రసూల్

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణం ట్రంకు రోడ్డు ఉదయగిరి వంతెన సెంటర్ వద్ద టైలర్ దుకాణం నిర్వహించే షేక్ రసూల్ కు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థికంగా కష్టాలు చుట్టు ముట్టాయి. అతని కుమార్తె షామియా జన్మత మానసిక దివ్యాంగురాలు. మంచం పైనే ఆమె జీవితమంతా కొనసాగుతోంది. అయినా ఏనాడు ఆ విషయాన్ని పట్టించుకోకుండా ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటూ వస్తున్నాడు. తన పనులు కూడా తాను చేసుకోలేకున్నా భార్య సైరా భాను చేదోడు వాదోడుగా నిలుస్తుంది. ఈ క్రమంలో గత కరోనా సందర్భంలో ఆమె కాలేయ వ్యాధికి గురికావడంతో ఆమె కూడా మంచం పట్టారు. దీంతో వారిద్దరికీ సపర్యాలు చేస్తూ దుకాణం నిర్వహించుకోవడం కష్టతరంగా మారింది ఈ క్రమంలో వారి వారి చికిత్సకు కుమారుడు ఇలియాస్ సివిల్స్ పరీక్షకు సిద్ధమైనందుకు భారీగా ఖర్చులు చేసి అప్పుల పాలయ్యాడు ప్రస్తుతం అప్పుల వాళ్లంతా అతన్ని చెల్లింపులు నిమిత్తం ఒత్తిడి చేస్తున్నారు ఈ క్రమంలో సులభతరమైన వాయిదాల పద్ధతిలో మాత్రమే తాను చెల్లించగలనంటా వేడుకుంటున్నాడు

వైఎస్ఆర్ సిపి నాయకుని కర్మక్రియలో నేదురుమల్లి,పాప కన్ను

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలంలోని పెనుబర్తి గ్రామానికి చెంది న వైస్సార్సీపీ నాయకులు కొప్పుల లీలా మోహన్ రెడ్డి ఈ నెల 6 తేదీన గుండెపోటుతో ఆకాలమరణం చెం దడం జరిగింది. గురువారం స్వగ్రా మ మైన పెనుబర్తి గ్రామంలో జరిగి న పెద్ద కర్మక్రియ లో తిరుపతి జిల్లా వైస్సార్సీపీ జిల్లాఅధ్యక్షులు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి,రాపూరు మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖు లు ఎఎంసి మాజీ చెర్మన్ పాపక న్ను దయాకర్ రెడ్డి,పాల్గొనివారికినివాళు లు అర్పించారు. వీరితో పాటురాపూ రు మండల వైసిపి అధ్యక్షులుపాపక న్ను దయాకర్ రెడ్డి,పాపకన్నురాజగో పాల్ రెడ్డి,దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహారెడ్డి, మాద మాల పిచ్చిరెడ్డి,డాక్టర్ ఖాదర్బాషా, కలపాటి మధుసూదన్ రెడ్డి,కేతు సుబ్బరెడ్డి,మండలంలోని నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవు:ఎస్ఈ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: విద్యుత్ భవన్ లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీరు విజయన్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ విద్యుత్ కోతలు లేవని అధికారికంగా కాని, అనధికారకంగా కాని జిల్లాలో ఎటువంటి విద్యుత్ అంతరాయలు లేవని జిల్లాకు కేటాయించిన కోటాలోనే మిగులు విద్యుత్ ఉందని తెలిపారు. నెల్లూరు జిల్లాకు కేటాయించిన రోజువారి కోటా20 ఎంయులని అంటే 200 లక్షలు యూనిట్స్అనిగత వారం రోజులుగా చూస్తే రోజుకు15ఎంయు మాత్రమే జిల్లా వినియోగదారులు వాడుతున్నారని ప్రభుత్వం వారూ కేటాయించిన 20 ఎంయుకంటే తక్కువగా విద్యుత్తు వాడుతున్నారని కాబట్టి జిల్లాలో ఎక్కడా విద్యుత్ కోతలు లేవని తెలిపారు. ప్రతిసెక్షన్ ఆఫీసులో అధికారులు సిబ్బందిని పీక్లోడ్లో సబ్స్టేషన్లోనే ఉండాలని ఆదేశాలు కూడా ఇచ్చిమని తెలిపారు. రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని మెయింటెనెన్స్ వర్క్ అని చెప్పి ఎక్కడ విద్యుత్ ఆపడం లేదని రెండవ శనివారం రోజు మెయింటెనెన్స్ పనులు చేపడతామని అది కూడా ముందు రోజే వినియోగదారులకు పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు.

ఫార్మా కంపెనీ పేలుడులో కార్మికుల మృతికి కారణం ఎవరు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : అచ్యుతాపురం ఎసెన్షియా ఫార్మా కంపెనీ రియాక్టర్ల పేలుడు కార్మికుల మృతికి కారణం ఎవరు?అనిహెల్ప్ కార్యదర్శి హైకోర్టు అడ్వకేట్ జీవీ నాగరాజ రావు ప్రశ్నించారు. సరైన సేఫ్టీ మెజర్లు తీసుకునేలా కంపెనీలపై చర్యలు తీసుకోవాల్సిన ఏపీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఫైర్ సేఫ్టీ అధికారులు, ఎప్పటికప్పుడు తనిఖీ చేయకుండా ఇండస్ట్రీ ఫ్రెండ్లీ అనే కాన్సెప్ట్ తో భారీగా మామూళ్ళు తీసుకోవడం, తీరా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యకు అవినీతి అధికారుల తలబిరుసుతనానికి మూల్యం చెల్లించేది అమాయకులైన కార్మికులు, ఉద్యోగులు. పేలుడు సంపూర్ణంగా యాజమాన్యం నిర్లక్ష్యం అధికారుల అవినీతే కారణం. ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడులో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని బతికీ ఉన్న వారి వైద్యంకోసం ఏమాత్రం సంశయించకుండా వైద్యం అందించాలి. సంబంధిత అధికారులు అక్రమ ఆస్తులపై విచారణ చేయాలి. ఫ్యాక్టరీలలో సేఫ్టీ సెక్యూరిటీ ప్రమాణాలను నిరంతరం పరిశీలించి పెనాల్టీలు తదుపరి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర–రాపూరు: జాతీయవ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై రాపూరు మండలం లోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వైద్యాధికారులు డాక్టర్ ప్రమీలా రాజ్యకుమారి, డాక్టర్ సూర్యదర్మేంద్ర తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి బుధవారం, ప్రతి శనివారం గర్భవతులకు మరియు ఐదు సంవత్సరములలోపు పిల్లలకు వేయవలసిన టీకాల గురించి మరియు దానికి సంబంధిం చిన కార్యాచరణ ప్రణాళిక ఏవిధంగా తయారు చేసుకొని అమలుచేయవలెనో దానిమీద శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ స్టాఫ్,ఎంఎల్ హెచ్ పి ఎస్,ఎఎన్ఎంఎస్లు పాల్గొన్నారు.

నేడు జాతీయ అంతరిక్ష దినోత్సవం

విశాలాంధ్ర – కొండాపురం : చంద్రయాన్–3 ప్రయోగం విజయానికి గుర్తుగా ఆగస్టు 23ను కేంద్ర ప్రభుత్వం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించింది. కేవలం రూ. 615 కోట్లతో ఇస్రో శాస్త్రవేత్తలు చంద్ర యాన్–3 ప్రయోగాన్ని నిర్వహించి చారిత్రక విజయం అందుకున్నారు. 'టచ్చింగ్ లైవ్స్ వైల్ టచ్చింగ్ ద మూన్ – ఇండియాస్ స్పేస్ సాగా'అనే ఈ ఇతివృత్తంతో తొలి నేషనల్ స్పేస్ డే నిర్వహించనున్నారు. ఈ రోజున దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలలు ,పాఠశాలల్లో ఉపగ్రహ నమూనాలు ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వహిస్తారు. నేషనల్ స్పేస్ డే సందర్భంగా ఇస్రో, మై గోవ్ అంతర్జాల వేదికగా క్విజ్ పోటీలు నిర్వహించి ఈ - సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. చంద్రయాన్ –3 విజయంతో అంతరిక్ష పరిశోధనల్లో భారత కీర్తి పెరిగిందని సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

నేడు ఉపాధి గ్రామ సభలు

విశాలాంధ్ర–అనంతసాగరం: అనంతసాగరం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ఒక్కరోజు ఉదయం10 గం" నుండీ మధ్యాహ్నం 2 గం " వరకు ఉపాధి గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో మధుసూదన్ రావు గురువారం తెలిపారు.స్థానిక మండల పరిధిలోని గ్రామసభలకు ప్రత్యేక అధికారులను నియమించామని, ఈ సభలలో 2024-2025 ఉపాధి పనులు గురించి చర్చించి ఆమోద ముద్ర వేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ సభలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరుకావాలని ఆయన తెలిపారు. గ్రామాలలోని ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ఏడుకొండలు

విశాలాంధ్ర–రాపూరు: రాపూరు మండలాభివృద్ధి అధికారిగా ఎల్.ఏడు కొండలు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ కార్యాల యంలో పంచాయతీ విస్తరణ అధికారిగా పని చేస్తూ సైదాపురం మండలంకు బదిలీపై వెళ్లారు. ఎన్నికలని మిత్తం రాపూరుకు వచ్చిన ఎంపీడీ ఓ లు పూర్వ స్థానాలకు వెళ్లిపోవడంతో సైదాపురంలో పని చేస్తున్నఏడు కొండలు బదిలీపై రాపూరు ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు.

పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి: సీఈఓ జిజెరావు

దేశంలోనే మొట్టమొదటిసారి అదాని కృష్ణపట్నం పోర్ట్ ఎలక్ట్రికల్ లోడర్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: పర్యావరణ పరిరక్షణ కోసం అదాని కృష్ణపట్నం పోర్ట్ నిరంతరం కృషి చేస్తుందని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావ్ వెల్లడించారు. కృష్ణపట్నం పోర్టులో గురువారం ఎలక్ట్రికల్ వోల్వా లోడర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏపోర్టు లేనివిధంగా మొట్ట మొదటి సారిగా కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడను ఉపయోగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎలక్ట్రికల్లోడర్ వలన కాలుష్య నివారణతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు పర్యావరణ పరిరక్షణలో భాగంగానే అదాని కృష్ణపట్నంపోర్టుమూడుఎలక్ట్రికల్ లోడర్ లను తీసుకొని రావడంజరిగిందని ముందుగా ఒకలొడర్తో పనిప్రారంభించడం జరిగిందన్నారు మరో రెండు లోడర్లు వారం రోజుల్లో కృష్ణపట్నం పోర్టుకు చేరుకుంటాయన్నారు. దేశంలో ఏ పోర్టులో ఎక్కడా లేనివిధంగా అదాని కృష్ణపట్నం పోర్టు పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్ లను ఉపయోగించడంలో రికార్డ్ సృష్టించడం జరిగింది అన్నారు. ఒక లోడరు గంటకు 18లీటర్ల డీజిల్వినియోగించడం జరుగుతుందని దీనివలన ఒక గంటకు 1157.8 కిలోల ఉద్గారాలు వెలువడుతాయని సంవత్సరానికి 424 టన్నులు ఉద్గారాలును ఎలక్ట్రికల్ వాహనాలతో కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు రాబోయే రోజుల్లో అదాని కృష్ణపట్నం పోర్టులో ఎక్కువ శాతం ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించి కాలుష్యం నివారణకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సుమారు ఒక ఎలక్ట్రికల్ లోడర్ 2కోట్ల 80 లక్షలు విలువ చేస్తుందని ప్రస్తుతానికి ఆదాని కృష్ణపట్నం పోర్టులో మూడు లోడర్లు తీసుకురావడం జరుగుతుందన్నారు ఒక గంట చార్జింగ్ చేయడం వలన నాలుగు గంటలు నిరంతరంగా లొడర్ పనిచేస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు లాజిస్టిక్స్ హెడ్ శ్రీధర్అని, సేఫ్టీ మేనేజర్ వేణు, టెక్నో కమర్షియల్ హెడ్ రమేష్ బాబు, కోల్ యార్డ్ హెడ్విజయ్ మజ్జి,ఈహెచ్ హెడ్వేణుగోపాల్ రెడ్డి, రామకృష్ణ, గంగా సతీష్, వివిధ విభాగాలు హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి గ్రామసభలకు ప్రత్యేక అధికారులు

విశాలాంధ్ర–ముత్తుకూరు: ఈనెల 23న జరిగే జాతీయ ఉపాధి హామీ గ్రామ సభల ప్రత్యేక పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు నియమించినట్టు ఎంపీడీవో ప్రత్యూష గురువారం తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ బ్రహ్మ దేవం పంచాయితీకి మండల పరిషత్ పరిపాలన అధికారి లక్ష్మణ కుమార్, ఈపూరు బిట్ వన్ కు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ, దొరువుల పాలెం పంచాయతీకి ఎంఈఓ 1 మధుసూదన్, పంచాయతీకి వెలుగు సిసి గంగాధర్, ముత్తుకూరు పంచాయతీకి డిప్యూటీ తహసిల్దార్ పీటర్ డేనియల్ రావు, పాటూరు వారి కండ్రిగ పంచాయతీకి టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వరి, దువ్వూరు వారి పాలెం పంచాయితీకి వెలుగు సిసి సరోజనమ్మ, మ ల్లూరు పంచాయతీకి రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ రాజు, ముసునూరి వారి పాలెం పంచాయతీకి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కుమార్ రెడ్డి, పైనాపురం పంచాయతీకి వెలుగు ఏ పి ఎం. పెంచల బాబు, నారికేల్లపల్లి పంచాయతీకి పంచాయతీరాజ్ ఏఈ సురేష్ బాబు, నేలటూరు పంచాయతీకి వెలుగు సిసి సునీత, పంటపాలెం పంచాయతీకి ఈవో పి ఆర్డి. హేమంత్, పిడతా పోలూరు పంచాయతీకి మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి, పొలం రాజు గుంట పంచాయతీకి వెలుగు సిసి మంజుల, పొట్టెంపాడు పంచాయతీకి ఇరిగేషన్ ఏఈ శేషారెడ్డి, కృష్ణాపట్నం పంచాయతీకి ఎండిఓ ప్రత్యూష, తాళ్లపూడి పంచాయతీకి మండల విద్యాశాఖ అధికారి 2, హేమ సుందర్ రావు, మామిడిపూడి పంచాయతీకి ఏపీవో వెంకటే శ్వర్లు, వల్లూరు పంచాయతీకి ప్రెస్టేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సంజయ్ స్టీఫెన్ లను నియమిస్తూ మండల విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి:సిఐటియు

విశాలాంధ్ర – అనంతసాగరం : కలకత్తాలోని ఆర్ జి కార్ మెడికల్ కాలేజీలో మహిళా జూనియర్ డాక్టర్ పై లైంగికదాడి చేసి హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అనంతసాగరం మండల కేంద్రంలో గురువారం సిఐటియు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అనంతసాగరం మండల సిఐటియు కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ దేశం మొత్తం భయపడే విధంగా కలకత్తా నగరంలో మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేశారని అన్నారు. కలకత్తాలో జరిగిన అత్యచారంలో కీలకమైన నిందితులను బయటకు రానివ్వకుండా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రయత్ని స్తుందని, అసలైన నిందుతులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్,రైతు సంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, మీరా మొహిద్దీన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు, వెలుగు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర–ముత్తుకూరు: ప్రకృతి వ్యవసాయం ఏ విధంగా చేయాలన్నా అంశాలపై గురువారం మండలంలోని తాళ్లపూడి, బ్రహ్మదేవం, మల్లూరు గ్రామాలలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు మండల మండల వ్యవసాయ శాఖ అధికారి జ్యోత్స్న రాణి గురువారం తెలిపారు. ఈ శిక్షణ లో ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే జీలుగ, జనుము, పచ్చిరొట్ట విత్తనాలకు ప్రత్యామ్నాయంగా నవధాన్యాలను కూడా విత్త వచ్చని వివరించడం జరిగింది. నవధాన్యాలను కూడా 50% రాయితీతో ఎకరాకు 15 కేజీలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తుందని అవసరమైన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల లో సంప్రదించి తెలియజేయాలని ఆమె కోరారు. నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్ జీవ రసాయన ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగినదని ఆమె తెలిపారు. జీవ రసాయనికి ఎరువుల వాడకాన్ని తగ్గించి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలని ఆయన కోరారు క్షేత్రస్థాయిలో వరి, వేరుశనగ పొలాలను పరిశీలించి, సస్యరక్షణ చర్యలను వివరించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే ఈ శిక్షణా తరగతులకు నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ పాల్గొని రైతులకు సస్యరక్షణ పై అవగాహన కల్పించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు, ప్రసన్నకుమార్, జగదీష్, కరీం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడిని హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షుని పరామర్శ

విశాలాంధ్ర– కావలి: కావలి బుడం గుంట ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ జాకీర్ అనే దివ్యాంగుడిని గురువారం హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాషా పరమర్శించారు. ఈ సందర్భముగా ఘనీబాషా మాట్లాడుతూ గత 8సంక్రితం సరదాగా సముద్రస్నానానికి అని వెళ్లి జాకిర్ సముద్రంలో మునిగిపోయి వెనుక వెన్నుపూస విరిగిపోయి అదృష్టవశాత్తు బతికినా గత 8 సంవత్సరాలుగా మెడ తల భాగం మినహాయించి శరీరం మొత్తం ఎటువంటి చలనం లేక జీవచ్ఛవంలా కాళ్ళు, చేతులు వంకర్లు తిరిగి, అన్ని మంచం మీదనే కదిలే పరిస్థితి లేక బతుకు వెల్లడిస్తూన్నా జాకిర్ పరిస్థితి కడుదయనీయమని హ్యాపీ సేవా సంస్థ జాకీర్కు అన్నివిధాలుగా అండగా నిలుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో జాకీర్ తల్లి,తండ్రి షేక్. బాషా ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆదాల

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన ఓ ఆనంద్ ని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్రెడ్డితో కలసి గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్రెడ్డి కొన్ని విషయాలుపైన సమగ్రంగా చర్చించారు.అదే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమ కేసుల వ్యవహారంపై ఈ సందర్భంగా రూరల్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్రెడ్డి కలెక్టర్ తీసుకు వచ్చారు. అదేవిధంగా రూరల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల వైస్సార్సీపి కార్యకర్తలకు సంబంధించిన పలు సమస్యలపైన ఆదాల ప్రభాకర్రెడ్డి కలెక్టర్ ఆనంద్‌తో చర్చించారు. నెల్లూరు రూరల్మండలంలోనిఉప్పుటూరు గ్రామానికి సంబంధించినఆ గ్రామ రైతులతో కలసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు గునపాటి శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్సూరిబాబు, ఉప్పుటూరు గ్రామ వైసీపీ నాయకులు అంబటి వెంకట నరపరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలం అంక భూపాల పురం గ్రామానికి చెందిన పెగడ రమణయ్య, నరసింహారావులకు చెందిన గేదెలు, పొలాల్లో మేతకు వెళ్లి విద్యుత్ తీగలు తగిలి మృత్యువాత పడ్డాయి. నష్ట పరిహారం క్రింద, రైతులిద్దరికీ విద్యుత్ శాఖ తరపున 1.55 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు చేతుల మీదుగా రైతులకు నష్ట పరిహారం చెక్కులను అధికారులు అందజేశారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ టి.మధుబాబులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపా లిటీ పరిధిలోని ఆనందపురం గ్రామస్తుల ఆహ్వానంతో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రొంపిచర్ల శోభనాచల లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం చివరి రోజు ప్రతిష్ట కార్యక్రమం జరిపారు. గురువారం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దామచర్ల చంద్రమౌళి వారి కుమారులు సుమన్, సతీష్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా జనం తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పలు కార్య క్రమాల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మనవరాలు హాఫ్ శారీ ఫంక్షన్ కావలి పట్టణంలోని వెంగలరావు నగర్‌లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.అనంతరం రూరల్ మండలం ఆముదాలదిన్నె కు చెందిన తాతా రాజేంద్ర - సునీత దంపతుల కుమార్తె రాజ్యలక్ష్మి నలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. తాళ్లపాలెం కు చెందిన మక్కి శ్రీహరి - విజయలక్ష్మి దంపతుల కుమార్తె మమత గంధపు నలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

రోడ్లను ఆక్రమిస్తే చర్యలు :కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: పాదాచారులు, వాహన చోదకులకు అడ్డంకిగా మారి ట్రాఫిక్ అంతరాయాలకు కారణమవుతోన్న రోడ్డు ఆక్రమణలపై జారిమానాలతో కూడిన కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం ఉదయం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుంచి సిరి మల్టీప్లెక్స్, అర్చన సినిమా హాలు మార్గంలో ఏసీ కూడలి వరకు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ కూడళ్లలోని ఐ ల్యాండ్ లను, డివైడర్లను పరిశీలించిన కమిషనర్, వాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి పచ్చదనం పెంచాలని సూచించారు. ఫుట్ పాత్‌లపై ఏలాంటి వాణిజ్య, వ్యాపార సైన్ బోర్డులు పెట్టవద్దని దుకాణదారులకు తెలియజేసి వాటిని తొలగించారు. నగర వ్యాప్తంగా ఫుట్ పాత్ లను పరిశీలించి ఆక్రమణలపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని రోడ్లపై ఉన్న భవన నిర్మాణ సామాగ్రి ఆక్రమణలను తొలగించేలా యజమానులకు నోటీసుల ద్వారా తెలియజేయాలని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని కమిషనర్ ఆదేశించారు. ఏ.సి కూడలిలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఇతర వసతులను కల్పించేందుకు నివేదికలు సిద్ధం చేయాలని రెవెన్యూ విభాగాన్ని ఆదేశించారు. ట్రంక్ రోడ్డు ప్రాంతంలోని లాడ్జీలు, హోటళ్ళు ఇతర వాణిజ్య భవనాలను తనిఖీ చేసి వాటి అనుమతులు, డ్రైను, తాగునీటి కనెక్షన్లను పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ సూచించిన ప్రమాణాలు, నిబంధనలను ఉల్లంఘించిన వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఏ.సి కూడలి సమీపంలోని బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను విక్రయించడం, వ్యర్థాలను రోడ్లపై వేయడాన్ని గమనించిన కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ.లు సంజయ్, చంద్రయ్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, టి.పి.ఓ.ప్రకాష్, డి. ఈ.ఈ.అనిల్,,రెవెన్యూ అధికారి సమద్, ఇంజనీరింగ్ , ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల వార్షికోత్సవం

విశాలాంధ్ర-అనంత సాగరం : అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామంలో వెలసిన పోలేరమ్మ, చింతాలమ్మ, అంకాలమ్మ గ్రామదేవతల తిరుణాల వార్షికోత్సవ సందర్భంగా 2వ రోజు గురువారం స్థానిక పాకనాటి రెడ్డి గార్లు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గుడిలో పూజలు చేసి మంగళ వాయిద్యాల నడుమ సారెను బహుకరించారు. గ్రామ దేవతల వార్షికోత్సవ జాతర సందర్భంగా గుడిని పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు.భక్తులు దేవతలదర్శన భాగ్యం పొందారు. గ్రామ దేవతల వార్షిక తిరుణాలు సందర్భంగా భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాట నృత్య ప్రదర్శన భక్తులందరినీ ఆకట్టుకుంది. భక్తులందరికీ ప్రసాదంతో పాటు, స్వీట్లు మజ్జిగ అందించి, ప్రతి సంవత్సరం తిరునాళ్ళు ఘనంగా నిర్వహిస్తామని ఉభయకర్తలు తెలిపారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పూసల కాలనీ అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాలపై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ మహిళా పోలీస్ షేక్ ఆరిఫా మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడపిల్లలకు వివాహ వయసు వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. గర్భవతులు కూరగాయలు ఆకుకూరలు పాలు పండ్లు కోడిగుడ్లు లాంటి మంచి పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త షేక్ గాజుల జబీన్, ఏఎన్ఎం జయమ్మ, ఆశ మహబూబ్ జాని తదితరులు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి విసిని కలిసిన చేవూరు సురేంద్ర

విశాలాంధ్ర - కావలి: పక్కుల విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ఉపకులతిని గురువారం సైన్యం ఎంజెఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చేవూరు సురేంద్ర కలిసి పుష్ప గుచ్చం, శాలవతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చేవూరు సురేంద్ర మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) ప్రభుత్వంలో మంచి పరిపాలన అందించాలని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని విద్యార్థులకు మంచి కోర్సులు అందించాలని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం విలువలతో కూడిన పరిపాలన అందిస్తుంది కాబట్టి ఉన్న అవకాశాలు ఉపయోగించకొని విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయటంతో పాటు, విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్యను, వసతులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,మదన్ కుమార్ పాల్గొన్నారు.

నామమాత్రపు తనిఖీలపై ప్రజలు ఆగ్రహం

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర- రాపూరు :రాపూరు లోని ఈదల చెరువులో ఆక్రమణలపై గురువారం విశాలాంధ్ర పేపర్ లో ప్రచురితమైన ఆక్రమణలో రాపూరు ఈదల చెరువు కథనానికి గ్రామ రెవె న్యూ వి ఆర్ ఓ నామమాత్రపు పరి శీలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులో ఆక్రమణల పై గురువారం గ్రామ రెవెన్యూ వి ఆర్ ఓ నామమాత్రపు తనిఖీలుచేప ట్టారు. ఈ సందర్భంగా వి ఆర్ మా ట్లాడుతూ చెరువుల అభివృద్ధి ఆక్రమణలపై ఇరిగేషన్ శాఖ అధికారు లు పూర్తి బాధ్యతలు వహించాల్సి ఉంటుందన్నారు. కాని మండలంలో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపంతో భూ బకాసు రులు తమకు ఎవరు అడ్డు రారానే ధైర్యంతో యదేచిగా చెరువులను ఆక్రమించటం జరుగుతుందని తెలియజేసారు. ఇరిగేషన్ అదికారులు స్పందించలేదని ఇప్పటికైనా రెవె న్యూ, ఇరిగేషన్ శా ఖ అధికారులు సమన్వయంతో పనిచేసే ఈదల చెరువులో ఏర్పా టైన ఆక్రమణలను తొలగించి రైతులను అదుకోనె విధం గా, చర్యలు తీసుకో వాలని, అధికా రుల పై ప్రజలు అనుమానాలు పడె విందంగా కాకుండా చర్యలు చేపట్టాలని పర్యావరణ వేత్తలు, ప్రజలు కోరుకుంటున్నారు.

అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని గండిపాళెం ఆంధ్రప్రదేశ్ రెసిడె న్షియల్ బాలుర పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సి పాల్ జె.పుష్పరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు పిజిటి, గణితం పిజిటి స్టాఫ్ నర్సు సిబ్బంది కావాల్సి వుందని తెలిపారు. 2018 డిఎస్‌సి నియమ నిబంధనలు ప్రకారం ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 27వ తేది లోపు తమ వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారం, అర్హతలు గల జెరాక్స్ పత్రలను పాఠశాలలో సమర్పించాలని కోరారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు ఆధారంగా తీసుకొని ఎంపిక చేస్తారని ప్రిన్సిపాల్ జె. పుష్పరాజ్ తెలిపారు.